RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 72

మంగళవారం
ఫిబ్రవరి 4, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379

# నాలాలు మాయం!

- వాననీళ్లు ఎటుపోవాలె?
- పొంచిన ముప్పు.. పట్టించుకునే వారే లేరా?
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పలువురి విజ్ఞప్తి





**వేద న్యూస్, వరంగల్ ఫోకస్ టీమ్ :**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో అతి పెద్ద నగరంగా పేర్కొంటున్న వరంగల్‌లో నాలాలు కుచించుకుపోతున్నాయి. కాదు.. కాదు.. కుచించు కుపోయేలా చేస్తున్నారు.! గ్రేటర్ వరంగల్ నగరం లోని 28వ డివిజన్ సుశీల్ థియేటర్ లైన్‌లో నాలా లను పూర్తిగా ఆక్రమించేసుకున్నారు..! కనీసంగా నాలాలు కనిపించకుండా.. పూర్తిగా మూతపడేలా వారి వ్యాపారాలకు అనుగుణంగా స్వార్థంగా వ్యాపారస్తులు నాలాల దారిని క్లోజ్ చేశారు. దాంతో వాన నీళ్లు ఎక్కడికి పోవాలి? అనే ప్రశ్నకు సమాధానం ఎవరు చెప్తారు మరి.. చిన్నపాటి చిరుజల్లుకే సదరు ప్రాంత సమీప పరిసరాలన్నీ జలమయం అయ్యే పరిస్థితులు ఏర్పడుతాయి. ఇక.. వానాకాలంలో ఉధృతంగా వర్షాలు కురిస్తే.. పొంచే ముప్పు సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఊహించని స్థాయిలో నష్టం జరిగే అవకాశాలు మెండుగానే ఉంటాయి. అయితే, ఈ విషయాలన్నీ అసలు పట్టించుకునే వారు ఎవరు? అనే ప్రశ్న సైతం ఉదయిస్తోంది. వర్షపు నీటిని అడ్డుకుంటే.. లేదా వాటిని ఫ్రీగా భూ మి లోపలికి లేదా నగరం బయటకు పంపించ కపోతే ఏర్పడే ప్రమాదం గురించి నగరవాసులకు కనీసంగా అవగాహన లేకపోవడం ఆందోళనకరమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలో నాలాల సంరక్షణపై నగర మేయర్ తో పాటు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, తద్వారా మాత్రమే నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధికి కేరాఫ్‌గా తీర్చిదిద్దవచ్చని పేర్కొంటున్నారు.



## ప్రతిభ ఉన్న పోలీస్ క్రీడాకారులను
# ప్రోత్సహిస్తాం: సీపీ

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హజరై పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహయ సహకారాలను అందజేయడం

మిగతా 4వ పేజీలో..

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై
# వివక్ష చూపడం సరికాదు

- మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించి ఎందుకింత వివక్ష ప్రదర్శించారని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రశ్నించారు. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ

ఏఐసీసీ,టీపీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతోందని మండి పడ్డారు. కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఉద్దేశంతోనే కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధులు కేటాయించలేదని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల బకాయికి చెల్లిస్తే రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. కాగా ఈ నిరసన కార్యక్రమానికి వరంగల్ తూర్పు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు దూరంగా ఉండడంతో చర్చంశనీయంగా మారింది. దీనిపై స్పందించిన

సారయ్య పలు కార్పొరేటర్ ల పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తూర్పులో కార్పొరేటర్ ఎవరు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కారు అని అన్నారు. ముఖ్య నాయకుల పుట్టినరోజు వేడుకలు చేసే అంత శ్రద్ధ పార్టీ పిలుపు కార్యక్రమాలకు దూరంగా ఉండడం వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది : ఎమ్మెల్యే జీఎస్సార్ 4లో..**



# ప్యాచ్ వర్కేనా..?

- ప్రమాదం చెప్పి రాదు కదా..!
- కొత్త సిమెంట్ పోల్ వేస్తేనే మేలు: స్థానికులు

**వేద న్యూస్, వరంగల్:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని పాత బీట్ బజార్ ప్రాంతంలో సిమెంట్ పోల్‌కు ప్యాచ్ వర్క్ చేసి ఉండటం చూసి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆ దారి గుండా వెళ్లే నగరవాసులకు ప్రమాదం పొంచి ఉందని అభిప్రాయపడుతున్నారు. నీరు నిలిచి ఉండటంతో పాటు అనుకుకోకుండా బలంగా గాలి వీస్తే.. సిమెంట్ పోల్ సగానికి విరిగే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నగరంలోనే అతి పెద్ద వ్యాపార సముదాయమైన పాత బీట్ బజార్ ప్రాంతంలో ఉన్న సిమెంట్ పోల్‌కు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ కూడా పదుల సంఖ్యలో ఉన్నాయని, ప్రమాదవశాత్తు పోల్ విరిగినట్టయితే సమీప ప్రాంతవాసులకు విద్యుత్ కనెక్షన్ కట్ అవడంతో పాటు ఊహించని ఘటనలు జరగొచ్చని వెల్లడిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి.. ప్యాచ్ వర్క్ చేసిన సదరు సిమెంట్ పోల్‌ను తొలగించి.. నూతన పోల్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.





## శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠములో ఘనంగా
# వసంత పంచమి వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ నగరంలోని రంగంపేటలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠములో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమం చిన్నారుల అక్షరాభ్యాసంతో ముగిసింది. ఈ సంవత్సరం వసంత పంచమి రెండు రోజులు రావడంతో మొదటి రోజు హెూమాలు విద్యార్థులకు నాలుకపై బీజాక్షరాలు వ్రాయడం జరిగిందని రెండవ రోజు వసంత పంచమి పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించామని సృష్టిలో వసంత పంచమి ఎంతో పవిత్రమైన రోజు అని



ఈరోజు అమ్మవారిని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని పవన్ శర్మ తెలిపారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీం వార్నింగ్



హైదరాబాద్ : పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వేసిన అనర్హతా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత అని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసే వరకా అంటూ అసహనం ప్రదర్శించింది. అయితే ఎంత కాలం పడుతుందా అన్నదాదనిపై తాను స్పీకర్ ను అడిగి నిర్ణయం చెప్తానని ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు తెలిపారు. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎన్నికల్లో గెలిచి, తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మందిపై అనర్హతా వేటు వేయాలని రెండు వేర్వేరు పిటిషన్లను బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసారు. పోచారం, కాలే యాదయ్య, సంజయ్ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీలపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. వారిని అనర్హులుగా ప్రకటించాలని ఆ మేరకు తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిటిషన్ ద్వారా సుప్రీంకోర్టును అభ్యర్థించింది. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చింది. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించలేమని, ఎటువంటి గడువు విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ తరపున ఈ పిటిషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేలలో 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద వారిని అనర్హులుగా ప్రకటించాలని హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను వెంటనే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ కార్యదర్శి హైకోర్టు ప్రత్యేక బెంచ్‌ను ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని, దీనికి కాలపరిమితి లేదని ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే, స్పీకర్ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ హైకమాండ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇలాంటి పిటిషన్లపై నిర్ణయం తీసుకునే హక్కు స్పీకర్ కు మాత్రమే ఉందని.. కోర్టులు ఆదేశించలేవని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. తదుపరి విచారణలో స్పీకర్ ఏం చెబుతున్నారన్నది ఆసక్తికరంగా మారింది.

# రోడెక్కుతున్న పల్లీల రైతులు

మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్ ఇలా తెలంగాణవ్యాప్తంగా వేరుశనగ రైతులు రోడ్డెక్కుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిచిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలంటూ ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కేవలం రెండు రోజుల్లోనే క్వింటా ధర ఏకంగా మూడువేలు తగ్గిపోవడంతో నష్టాలు తప్పవంటూ ఆందోళన చెందుతున్నారు. తెలంగాణాలో వేరుశనగ పంటపై ఆధారపడ్డ రైతులు ఎక్కువగానే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ రైతులకు పెట్టిన పెట్టుబడి తిరిగి వెనక్కు రావడం అటుంచితే నిండా అప్పుల్లో మునిగిపోయే దుస్థితి ఏర్పడింది.తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో క్వింటా వేరుశనగ ధర ఏడువేల రూపాయల నుంచి ఏకంగా రెండు రోజుల్లో నాలుగువేలకు పడిపోయింది. ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన రైతులకు అధికారుల నుంచి బెదిరింపులు ఎదురవ్వడంతో రెచ్చిపోయారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ను చొక్కా చిరిగేలా కొట్టారు. వికారాబాద్ జిల్లాలో సైతం వందలాదిగా రోడ్డెక్కిన పల్లీ రైతులు, గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేశారు. రైతులు ఇంతలా రోడ్డెక్కడానికి ప్రధాన కారణం లాభాలు పక్కన పెట్టి కనీసం గిట్టుబాటు ధరకూడా రాకపోవడమే.గతంలో 500 రూపాయలు ఉండే ఎరువుల బస్తా ఇప్పుడు 1800 రూపాయలు పలుకుతోంది. విత్తానాల ఖర్చు పెరిగిపోయింది. పురుగు మందుల ధరలు సరేసరి. కూలీల ఖర్చులు సైతం భారంగా మారాయి. ఇలా పెరిగిన ధరలను భరించి, ఆరుగాలం శ్రమించి, వేరుశనగ సాగు చేస్తే ఏకంగా రెండు రోజుల్లో క్వింటాకు మూడువేల రూపాయలు అమాంతం పతనమవ్వడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. తెల్లవారుజామున మూడు గంటలకు జోరున మంచుకురుస్తున్నా పల్లీలు కోసేందుకు వెళ్లి, రోజంతా పొలంలో శ్రమించి, మార్కెట్‌కు తీసుకొస్తున్నామనారు. ఇక్కడకు వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ, మిల్లర్లు కుమ్మక్కై ధరలు తగ్గిస్తున్నారని తెలంగాణలో వేరుశనగ రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక వడ్డీలతో బయట అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం, ఇప్పుడు కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కు రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణా వేరుశనగ రైతన్న.అయితే దీనిపై మార్కెట్ కమిటీ మరోలా స్పందిస్తోంది. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈ ఏడాది వేరుశనగ పంటలో ఆశించిన స్థాయిలో నాణ్యత లేదు. పంట నాణ్యత లేకపోవడం వల్లనే ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే విషయం రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మా పంటకు నాణ్యత లేకపోతే రెండు రోజుల క్రితం క్వింటా ఏడువేల రూపాయలకుపైగా ఎందుకు ధర పలికింది. ఇప్పుడు కేవలం రెండు రోజుల్లోనే ఎందుకు ఇంతలా పతనమైంది. ఇందంతా మార్కెట్ కమిటీ అధికారులు చేస్తున్న కుట్ర, కావాలనే రైతులను మంచుతున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ రైతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు కనీసం గిట్టుబాటుధర కల్పిస్తామంటూ ప్రకటనలు చేసే ప్రభుత్వాలు, పల్లీ రైతలను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇలాగే వదిలిస్తే గతంలో పత్తి రైతుల ఆత్మహత్యల తరహాలో పల్లీ రైతుల ఆత్మహత్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు రైతులు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే రైతులకు న్యాయం చేయాలనే డి?మాండ్ చేస్తున్నారు.

# మందు ముట్టుకుంటే షాక్



నిజామాబాద్ : మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. ఇటు మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

# ఓడిపోతామని అనుకోలేదు

## - అంబటి

గుంటూరు: ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని..జగన్ సీఎం అవుతారని అనుకున్నామని.. కానీ ఇంత ఘోరంగా ఓడిపోతామని అనుకోలేదని ఆ పార్టీ ముఖ్యనేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసలు ఎన్నికల్లో మాకు 11 సీట్లు మాత్రమే ఎందుకు వచ్చాయో మాకు అర్థం కావడం లేదని ...అలాగే కూటమికి 164 సీట్లు ఎందుకు వచ్చాయో వాళ్లకు కూడా అర్థం కావడం లేదని అంబటి కామెంట్ చేశారు. అంటే ఏం జరిగిందో అర్థం కావడం లేదన్నారు. మూడు పార్టీలు జత కట్టడంతో వారి బలం పెరిగిందా లేక..మనకు తెలియని వ్యతిరేకత మనపై ఉందా.. ఇంకేమైనా మాయా జరిగిందా అన్న అనుమానాలు మా మనసుల్లో కోకొల్లలుగా ఉన్నాయన్నారు.

# కుటుంబ సర్వే, ఎస్సీ వర్గీకరణపై లిస్ట్ రెడీ

హైదరాబాద్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ అంశాలకు సంబంధించిన నివేదికలు రాబోతున్నాయని చెప్పారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని ప్రకటన చేశారు.రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) తో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై శాసనసభలో చర్చకు పెట్టనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ రెండు అంశాలపై కీలక ప్రకటన చేశారు. ఫిబ్రవరి 2 వ తేదీన కుల గణన నివేదిక రాబోతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్ కూడా నివేదిక ఇవ్వబోతోందని పేర్కొన్నారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని స్పష్టం చేశారు.బ్రిటిషర్ల కాలంలో జరిగిన కులగణన ఆ తర్వాత జరగలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎంత మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మారినా వెనుకబడిన తరగతుల వారి లెక్కలు తేల్చలేదని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి బీసీల లెక్కలు తేల్చిందని పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా గతేడాది నవంబర్ లో సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టిన సంగతి తెలిసిందే. నవంబర్ 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటాను ఎంట్రీ పూర్తి చేస్తూ వచ్చారు.ఇక డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తూ వచ్చింది. ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించింది. క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది.జిల్లాల నుంచి వచ్చిన వివరాలను క్రోడీకరించి? ముసాయిదాను సిద్ధం చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఇది కూడా పూర్తి కావొచ్చినట్లు అధికారులు తాజాగా తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా కేబినెట్ సబ్ కమిటీ కి ఈ ముసాయిదా అందనుంది. ఆ తర్వాత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తాజాగా ప్రకటన చేశారు.మరోవైపు ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ వేదికగా భారీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు కూడా తేదీని ఖరారు చేశారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ శాఖల సమన్వయంతో

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం

## - కమీషనరేట్ లో 88 మంది బాలలకు విముక్తి..



గోదావరిఖని : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతంగా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో ×కమీషనరేట్ పరిదిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం మంది - 14, మరియు 02 కేసులు నమోదు చేసి 04 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం మంది-74 మంది మరియు 01 కేసు నమోదు చేసి 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

## - ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్

## - గోర్ బోలి భాషను అసెంబ్లీలో తీర్మానించాలి - షాద్ నగర్ పట్టణంలో ఎల్ హెచ్ పీఎస్ దీక్ష



షాద్ నగర్ : సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన ఒకరోజు దీక్షలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి మిట్టు నాయక్, మోహన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ హనీయా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 12 కొట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో దీనికి తీర్మానం ప్రవేశపెట్టి తద్వారా ఢిల్లీలో కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో లంబాడ భాషలో మాట్లాడగా వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసిన సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజలను నిర్వహించుకుంటారని, అట్టి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఆచరిస్తూ గోర్ బోలి భాషను మాట్లాడుతున్న 12 కోట్ల మంది గిరిజనులకు న్యాయం జరిగేలా ఈ భాషను అధికారికంగా చూడాలని అన్నారు. కేవలం గోవాలో 30 లక్షల మంది మాట్లాడే కొంకిణి భాషను అధికారికంగా ప్రకటించారని మరి 12 కోట్ల జనాభా గల గిరిజన భాషను కూడా రాజ్యాంగంలో చేర్చాలని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసిందని గుర్తు చేశారు.

జనపదామష్ప్రకారం రాష్ట్రంలో 3147 తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్ ను కెసిఆర్ 10% చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కూడా తమకు మిగిలిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఇందులో ముఖ్యంగా గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించేందుకు సహకరించాలని డిమాండ్ చేశారు. వెంటనే అసెంబ్లీలో తీర్మాన ప్రవేశపెట్టి దానిని కేంద్రానికి పంపాలన్నారు. అదేవిధంగా మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి 500 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాలని కోరారు. గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు

# డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేయండి

## - డిఆర్ఓకు యూటీఎఫ్ జిల్లా శాఖ వినతి



బద్వేలు : 2024 మే మాసంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే డ్యూటీ సర్టిఫికెట్ ఇప్పించుటకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఎం.విశ్వేశ్వర నాయుడు ను యుటిఎఫ్ జిల్లా శాఖ కోరింది. కడపలోని కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఎం.విశ్వేశ్వర నాయుడును కలిసి ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇప్పిచ్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ 2024 మే మాసంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నికల విధులు నిర్వహించారన్నారు. ఎన్నికలు మే మాసంలో జరిగినందున వేసవి సెలవులను నష్టపోయినందుకు గాను ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అర్జిత సెలవులను మంజూరు చేసిందని తెలిపారు. ఈ సెలవులను సర్వీసు రిజిస్టర్ నందు నమోదు చేయాలంటే ఎన్నికల విధులు నిర్వహించిన కాలానికి అధికారులు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేయాల్సి ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ అయిపోయిన వెంటనే ఉద్యోగులకు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేశారని, కమలాపురం నియోజకవర్గంతో పాటు మరి కొన్ని ప్రాంతాలలో డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం తహసీల్దార్లను కలిసి ఈ విషయంపై ప్రాతినిధ్యం చేసినా వారు సరిగా స్పందించడం లేదని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు వేసవి సెలవులలో విధులు నిర్వహించిన కాలానికి అర్జిత సెలవులను సర్వీసు రిజిస్టర్ నందు నమోదు చేయించుకొనుటలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా రిజర్వులో విధులు నిర్వహించిన పలువురు ఉపాధ్యాయులకు అధికారులు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల అర్జిత సెలవులను పొందేందుకు వీలు లేకుండా ఉన్నదన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, కమలాపురం అసెంబ్లీ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులతో పాటు, జిల్లా వ్యాప్తంగా రిజర్వులో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ తక్షణమే ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, ఆ మేరకు అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు.

# పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్




హైదరాబాద్ : తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది. మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు.అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు

## ఎస్సెస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఖిల్లాఘణపురం: విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మండలంలోని దొంతి కుంట తండా మోడల్ స్కూల్, మండల కేం ద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకుఅందించే భోజన వసతి, విద్యార్థుల మార్కుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉ పాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల సూచ నలు చేశారు. మార్చి 21వ తేదీ నుంచి పదో తరగతి వార్షికపరీక్షలు ప్రారంభంకానున్నా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులకు దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. **డబుల్ బెడ్రూం ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి...**మండలంలోని మామిడిమాడలో అసంపూర్తి గా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం త్వరి తగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం నాణ్యంగా ఉగాది పండుగ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాను సిద్ధం చే యాలని తహసీల్దార్ సుగుణకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, తహసీల్దార్ సుగుణ, ఎం పీడీవో వెంకటాచారి, ఎంఈవో జయశంకర్, ప్రిన్సిపాల్ ఉమాదేవి, సాయిచరణ్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్‌లో డబ్బులు దుర్వినియోగం

### - నిందితుడికి రెండేళ్ల జైలు

కొడంగల్: పట్టణంలోని పోస్టాఫీసలో పదేళ్ల కిందట జరిగిన డబ్బులు దుర్వినియోగం కేసులో నిందితుడికి రెండేళ్ల శిక్ష పడినట్లు ఎస్ఐ జీవి.సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ప్రజలు తమ ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ కోసం 23.07.2014 నుంచి 24.07.2014 వరకు రెండు రోజులు బ్రాంచీ ఆఫీస్ అకౌంట్ పేమేంట్స్ రాకపోవడంతో డబ్బుల విషయం గురించి పోస్ట్‌మేల్ సర్వీసెస్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ పోస్టుమేల్ సర్వీసెస్ రాములు, బుచ్చయ్యతో కలిసి కొడంగల్‌లోని బాలాజీనగర్ బ్రాంచీలో తనిఖీచేయగా అందులో రూ.74,340కు సంబంధించి ఎలాంటి లావాదేవీలు లేవని గుర్తించారు. ఈ విషయం గురించి బీపీఎం గోపాలకృష్ణ సొంత ఖర్చుల కోసం వాడుకున్నాడని తెలియడంతో డబ్బుల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్‌లను సీజ్‌చేసి విచారణ చేపట్టగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ నవీన్‌కుమార్ ఫిర్యాదు మేరకు గోపాలకృష్ణపై కొడంగల్ పోలీసస్టేషన్‌లో అప్పటి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. మంగళవారం నేరాభియోగపత్రాలను కొడంగల్ ఎస్ఐ జీవి.సత్యనారాయణ కోర్టులో దాఖలు చేయగా నిందితుడు గోపాలకృష్ణకు న్యాయమూర్తి శ్రీరామ్ రెండేళ్ల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

## త్వరలోనే రైతులందరికీ 'భరోసా'

కులకచర్ల: త్వరలోనే అన్ని గ్రామాల రైతులకు రైతు భరోసా డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని, ఎలాంటి ఆందోళన చెందొద్దని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఉదాహరణగా మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి పథకాలు అమలు చేశామని చెప్పారు. త్వరలో అన్ని గ్రామాలకు పథకాలు అందుతాయని తెలిపారు. ఇచ్చిన హామీలను విడతల వారీగా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జడ్పీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ బీఎస.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య, భరత్‌కుమార్, గోపాల్‌నాయక్, జంగయ్య, వెంకటయ్యగౌడ్, ఆనందం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటపొలాలపై ఏనుగు ల స్వైర విహారం

తిరుపతి : చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ అయ్యగారిపల్లె కు చెందిన ఉప్పు జయనరసింహులు మరియు కొంతమంది రైతుల కు చెందిన 4 ఎకరాలు వరిపొలం ను తొక్కి నాశనం చేసాయి. రైతుపొలం పంటపెట్టాలంటే మొత్తం భారీగా పెట్టుబడితో కూడుకున్నవిషయం. అలాంటిది ఏనుగులు పంటనాశనం చేయడం తో రైతుల ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. ఏనుగుల సంచారం ఉండటం తో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అధికారులు సూచించారు. ఏనుగు లు వున్నచోటుకి ఎట్టిపరిస్థితి లో వెళ్ళకూడదని తెలిపారు. ఏనుగు ల దగ్గర కు వెళ్లి తరిమె ప్రయత్నం చేస్తే ప్రతిఘటించి ప్రాణనష్టం కలిగించే అవకాశం ఉంది జాగ్రత్త గా ఉండాలని ల విజ్ఞప్తి చేసారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

రాచకొండ : హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ గ్రామం సమీపంలో బైక్ పై వెళ్తున్న వ్యక్తిని హయత్ నగర్ డిపో 2 కి చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. మృతుడు కూలి పని చేసుకుని ఇంటికి వెళ్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తి బంధువులకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేసారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ముందు నిరసనకు దిగారు. ఆర్టీసీ డ్రైవర్ని అదుపులోకి ఎందుకు తీసుకోలేదని బాధ్యత బంధువులు నిరసన వ్యక్తం చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించిన శాసనసభాపతి

వికారాబాద్ : వికారాబాద్ మండలం నారాయన్ పూర్ లో రూ. 2.43 కోట్లతో నూతన 33/11కేవి సబ్ స్టేషన్, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రూ. 3.13 కోట్ల అంచనా విలువతో నూతన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీఎస్పిడిసిఎల్ సంస్థ ఎస్ఈ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీవో వాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లుట్ల జీవి జీకే ఆర్వో హైస్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే యరపతినేని

మాచవరం : పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం, పిల్లుట్ల గ్రామం నందు గుర్రం వీర గోపాల కృష్ణారెడ్డి (జీవి జీకే ఆర్ఓ) ఉన్నత పాఠశాలను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. ఆ పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు పరిశీలించి స్వయంగా విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించారు. పాఠశాల నిర్వహణ పట్ల ఎమ్మెల్యే యరపతినేని సంతోషం వ్యక్తం చేశారు. అదే సందర్భంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని తో పాటు పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల ధనంజయ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, పిల్లుట్ల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలో చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మక్తల్: బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి, జూనియర్ సివిల్ న్యాయాధికారి వింధ్యనాయక్, మహమ్మద్ ఉమర్‌లు అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో సంగంబండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలతో పాటు, మక్తల్ టౌన్ మార్కెట్ యార్డులో చట్టాల పై విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. సదస్సులో వారు ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడారు. సివిల్, క్రిమినల్, ట్రాఫిక్ చట్టం, బాలకార్మిక, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, పిల్లలకు న్యాయ సేవలను అందించడం తదితర చట్టాలపై వారు అవగాహన కల్పించారు.

## ౯౦ గజాల స్థలం రూ.35 వేలు

### కొత్త రకం మోసానికి దారులు

హైదరాబాద్ : హైదరాబాద్‌లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చదరపు గజం లక్షపైనే ఉంటుంది. మెయిన్ సిటీలో అయితే గజం 3-4 లక్షలకు పైగా ఉంటే.. నగర శివారు ప్రాంతాల్లోనూ గజం 50 వరకు ఉంటుంది. అలాంటింది హైదరాబాద్ నగరంలో తక్కువ ధరకే ప్లాట్లు. అది కూడా 90 గజాల స్థలం రూ.35 వేలు మాత్రమే. ఈ మాటలకు ఆకర్షితులైన చాలా వేల మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. తక్కువ ధరకే ప్లాట్లు వస్తుండటంతో ఎగబడి కొన్నారు. తీరా అసలు విషయం తెలిసి ఖంగుతున్నారు. హైదరాబాద్- విజయవాడ హైవే మార్గంలోని ఆటోనగర్ హయత్ నగర్ మధ్య హరిణ వనస్థలి పార్కు ఉంది. కొన్ని వందల ఎకరాల్లో ఆ పార్కు విస్తరించి ఉంది. సమీప ప్రాంతంలో గజం రూ. 50 వేల నుంచి లక్ష వరకు పలుకుతోంది. ఆ పార్కుపై కన్నేసిన కొందరు కేటుగాళ్లు కబ్జా చేశారు. దాదాపు 582 ఎకరాల పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి అమాయకులకు విక్రయించారు. హరిణ వనస్థలి పార్కున్న భూమి మె?త్తం ప్రైవేటు పట్టాభూమి అంటూ తప్పుడు పత్రాలు సృష్టించారు. 1336 ఫసలీ రికార్డుల ప్రకారం హైదరాబాద్ నగరానికి చెందిన హనీఫాబీ అనే మహిళను ఆ భూములకు కస్టోడియన్‌గా నమ్మించారు. ఈ భూముల్లో కొన్నింటిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు లీజుకు ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఫారెస్ట్ అధికారులు ఆ భూములు వెనక్కి ఇవ్వకుండా వారే కబ్జా చేశారంటూ నమ్మించారు. ఈపత్రాలను చాలా మంది అమాయకులకు చూపించి విక్రయించారు.హరిణ వనస్థలి పార్కు లోనూ, పార్కు వెలుపల స్థలమంతా తమదేనంటూ మోసాలకు పాల్పడుతున్నారు. 90 గజాల స్థలం రూ.35 వేలకు విక్రయిస్తుండటంతో.. తక్కువ ధరకే ఖరీదైన ప్రాంతంలో స్థలం వస్తుందంటూ వేలమంది ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ రెండు, మూడేళ్ల కాలంలోనే సుమారు 50 వేల ప్లాట్లు విక్రయించినట్లు తెలిసింది. ఈ మేరకు రంగంలోకి దిగిన అధికారులు నిందితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అడ్వొకేట్ జిలానీ, యూసఫ్‌ఖాన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు లబోదిబోమంటున్నారు. తక్కువ ధరకే వస్తున్నాయని కదా అని రెండు, మూడు ప్లాట్లు కొన్నామని.. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. అయితే మరీ ఇంత అమాయకత్వం, అత్యాశ పనికిరాదని.. లక్షలు విలువ చేసే స్థలాన్ని రూ.35 వేలకు విక్రయిస్తే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నిస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మద్దూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు పేర్కొన్నారు. వారు మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో పలు పాఠశాలలను ఆకస్మికంగ తనిఖీ చేశారు. మద్దూర్ మండలంలోని పల్లెర్ల ఉన్నత పాఠశాలను ఎంపీడీవో నర్సింహారెడ్డి, పల్లెగడ్డ పాఠశాలను తహసీల్దార్ మహేశ్‌గౌడ్, అలాగే కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జడ్పీహెచ్‌ఎస్‌ను తహసీల్దార్ జయరాములు, గోకుల్‌నగర్, దుప్పట్టిఘట్టు పాఠశాలలను ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో వారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటకాలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. బియ్యాన్ని, వంటకాలతో పాటు, పాఠశాలల్లో రికార్డులను పరిశీలించారు. ఆర్ఐ జనార్దన్, ఎంపీవో రామన్న, తహసీల్దార్లు, ఎంపీడీవోలు ఉన్నారు, అదేవిధంగా, మాగనూరు మండలం పెగడబండ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో రహమతుద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వి ద్యార్థులకు వడిస్తున్న వంటలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిం చి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించా లన్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు. కృష్ణ మండలం గూడెబల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతినగర్ ప్రభుత్వ పాఠశాలను తహసీల్దార్ బి.వెంకటేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలు అడిగి తె లుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆయన సూచించారు.

## కేరళ లిక్కర్ స్కాంలో కవిత పేరు



హైదరాబాద్ : మొన్నటిదాకా దేశ రాజకీయాలలో ఢిల్లీ లిక్కర్ స్కాం సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చాలా రోజులపాటు జైలు శిక్ష అనుభవించారు. ఇటీవల కాలంలోనే ఆమె జైలు నుంచి బెయిల్ మీద విడుదలయ్యారుజైలు నుంచి విడుదలైన తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ వ్యవహారాలను వేగవంతం చేశారు. బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్నారు.. తెలంగాణ జాగృతి నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై విమర్శలు చేస్తున్నారు. ఇవి ఇలా ఉండగానే కవితపై కేరళ విపక్ష నేత సతీషన్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మలపురం జిల్లాలోని ఎడవన్న ప్రాంతంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలను వెల్లడించారు. "2003లో ఈ కుంభకోణం జరిగింది. అప్పట్లో పాలక్కాడ్ జిల్లాలోని ఎలపల్లి పంచాయతీలో ఓయాసిస్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు మీద భూములు కొన్నారు. ఆ తర్వాత ఆ కంపెనీకి అనుకూలంగా మద్యం విధానంలో సవరణలు చేశారు. అంతేకాదు మద్యం తయారు చేయడానికి ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ దూకుడుగా వ్యవహరించారు. ఎక్సైజ్ మంత్రి రాజేష్ ను సంప్రదించకుండానే శాఖ పక్షంగా అనుమతులు ఇచ్చారు. ఈ తతంగాన్ని మొత్తం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముందుండి నడిపించారు. ఆమె అప్పట్లో కేరళ వచ్చారు. ప్రభుత్వ పెద్దలను కలిసి.. చర్చలు జరిపారు.. నేను చేస్తున్న ఆరోపణలకు క్యాబినెట్ నోట్ ఆధారం. నేను మీడియాకు క్యాబినెట్ నోట్ విడుదల చేస్తే.. అది నకిలీదని మంత్రి ఖండించలేదు. ఓయాసిస్ కోసం మద్యం విధానాన్ని పూర్తిగా సవరించారు. దుకాణాల కేటాయింపులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు. ఒయాసిస్ కంపెనీకి అనుమతులు వచ్చిన విషయం పాలక్కాడ్ జిల్లాలోని డిస్టిల్లరీలకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో మద్య విధానం అమల్లోకి రావడంతోనే ఒయాసిస్ కంపెనీ కి యూనిట్ నిర్వహణకు అనుమతులు వచ్చేశాయి. అయితే ఈ వ్యవహారంలో కవిత పాత్ర గురించి మరింత లోతుగా పరిశోధించాల్సి ఉంది. ఆమె కేరళలో ఎక్కడ ఉన్నారు? ఎక్కడ బస చేశారు? ఏం మార్గంలో ఆమె వచ్చారు? ఆమె కలిసిన ప్రభుత్వ పెద్దలు ఎవరు? ఈ వ్యవహారంలో ఆమెకు అండగా ఉన్నవారు ఎవరు?" అనే విషయాలపై మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని సతీషన్ ఆరోపించారుఒయాసిస్ కంపెనీ పంజాబ్, మధ్యప్రదేశ్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. పంజాబ్ రాష్ట్రంలో భూగర్భ జలాలను తీవ్రంగా కలుషితం చేస్తోందనే ఆరోపణలు ఓయాసిస్ కంపెనీపై ఉన్నాయి. ఈ కంపెనీ పై సతీషన్ అనేక రకాలుగా ఆరోపణలు చేసినప్పటికీ ఇంతవరకు ఒయాసిస్ యాజమాన్యం స్పందించలేదు.." నేను పార్లమెంటు సభ్యుడిగా కొనసాగినప్పుడు పాలక్కాడ్ ప్రాంతంలో నీటి కొరత తీవ్రంగా ఉంది. అందువల్ల అనేక ప్రాజెక్టులను తిరస్కరించాల్సి వచ్చింది. ఒయాసిస్ కంపెనీ 8 కోట్ల లీటర్ల నీటిని వినియోగిస్తుంది.. అలాంటి కంపెనీకి ఎలా అనుమతులు ఇచ్చారని" సతీషన్ ఆరోపించారు. మరోవైపు ఈ ఆరోపణలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇవి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలకు ఉదాహరణ అని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర ఆరోపణలు చేనస్తున్న వారిపై చట్టపరంగానే ముందుకెళ్తామని ఆమె పేర్కొన్నారు.

## వచ్చే నెలలో వరంగల్ ఆస్పత్రి ప్రారంభం..

వరంగల్ : తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తోంది. ఈ మేరకు.. అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. రైల్వేలైన్లు, రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తోంది. మరోవైపు.. మామునూరు ఎయిర్‌పోర్టు పనుల్లో వేగం పెంచింది. ఇక.. వరంగల్‌లో వైద్యరంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. వరగంల్‌ను హెల్త్ సిటీగా మార్చాలన్న ఉద్దేశంతో.. నగరంలోని సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచింది.గత ప్రభుత్వ హయంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. భవన నిర్మాణం ఇప్పటికే పూర్తవగా.. ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు, 12 అంతస్తుల్లోని పకడలకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీలైన్, విద్యుత్తు, నీటిపైపులు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్, ఫైర్, ఏసీ, విద్యుత్తు, నీరు సరఫరాకు సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి. అయితే.. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి, ఎంజీఎం ఇంఛార్జి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ తెలిపారు. అయితే.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని 59 ఎకరాల్లో 24 అంతస్తుల్లో నిర్మిస్తుండగా.. 12 అంతస్తుల్లో 34 వైద్యవిభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం వినియోగించుకునేందుకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఆస్పత్రిలో ఏకంగా.. 2208 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా సదుపాయాలు కల్పిస్తున్నారు.ఇక.. మిగిలిన అంతస్తుల్లో డాక్టర్ల సమావేశ మందిరం, పీజీ విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్‌లు, ఇలా అన్నిరకాల సదుపాయాలు కల్పించనున్నారు. ఈ మేరకు.. అన్ని పనులు శరవేగంగా సాగుతున్నాయి. కాగా.. భవన నిర్మాణం, సర్వీసుల కోసం రూ.884 కోట్లు ఖర్చు చేస్తుండగా.. రూ.107 కోట్లతో వైద్యపరికరాలు కొనుగోలు చేస్తున్నారు. ఇక.. మిగతా పనులకు రూ.125 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. మొత్తంగా.. రూ.1,116 కోట్లతో ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. కాగా.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. వరంగల్ జిల్లా ప్రజలకు వైద్యానికి ఎలాంటి లోటు లేకుండా ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## వాట్సప్ ద్వారా తిరుమల సేవలు

తిరుమల : ఆంధ్రప్రదేశ్‌లో వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చింది. ఇలా లోకేష్ నెంబర్ ప్రకటించగానే అలా లక్షల మంది ప్రయత్నించారు. ఈ కారణంగా కొంత మందికి సర్వీసులు ఆలస్యమయ్యాయి కానీ ఈ సేవలు మాత్రం పరిపాలనలో ప్రజలకు సరికొత్త సేవలను అందించనున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లో ఉండే సర్టిఫికెట్లను తీసుకోవడానికి కూడా పెద్ద ఎత్తున డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం తీరిపోయింది. ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకునే అవకాశం వచ్చింది. ఇప్పటికి అయితే పరిమితమైన సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి కొత్త కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థను తీసుకు వచ్చింది. సర్టిఫికెట్లు ఇచ్చేందుకే ఇందులో కొంత మంది ఉద్యోగుల్ని నియమించారు. అయితే ఇప్పుడు ఆ సేవలు ఫోన్ లోనే అందిస్తున్నారు. అయితే ఊరకనే వస్తుంది కదా అని ఇష్టం వచ్చినట్లుగా టెస్టులు చేసి డౌన్ లోడ్లు చేసుకోవడం వల్ల ఈ ప్రయత్నానికే సమస్యలు వస్తాయి. ఇలాంటి సర్వీసు ప్రారంభించినప్పుడు అందరూ ఆతృతగా ప్రయత్నం చేస్తారు. నిజంగా అవసరం అయి ప్రయత్నించేవారికి ఈ కారణంగా సమస్యలు ఎదురవుతాయి. టెస్టింగ్ చేయడానికి ఉన్న పళంగా పని తీరు చూడాల్సిన అవసరం లేదు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ లో ఆర్టీసీ టిక్కెట్లు బుక్ చేసుకోవడం దగ్గర నుంచి దేవాలాయాల టిక్కెట్లు బుక్ చేసుకోవడం వరకూ అన్నీ ఉన్నాయి. దీంతో అందరికీ తిరుమల టిక్కెట్లు కూడా బుక్ చేసుకోవచ్చా అన్న సందేహం వచ్చింది.అయితే ప్రస్తుతానికి శ్రీశైలం, కాణిపాకం, సింహాచలం, ఇంద్రకీలాద్రి, అన్నవరం, ద్వారకా తిరుమల, శ్రీకాళహస్తి ఆలయాలను మాత్రమే చూపిస్తోంది. తిరుమల టిక్కెట్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. మూడు నెలల ముందుగానే మూడు వందల రూపాయల టిక్కెట్లు రిలీజ్ చేస్తారు. అయితే అలా రిలీజ్ చేసినవి కూడా వాట్సాప్ లో బుక్ చేసుకునే వెసులుబాటు ఉండాలని కొంత మంది అనుకుంటున్నారు. త్వరలో ఈ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ సర్వీసును ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ గా ఉంచుతూ వెళ్తే.. ప్రభుత్వం ప్రజలకు చేసే సేవల్లో ఇదే గొప్పది అవుతుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వారు తగ్గిపోతారు. ప్రజలకు బోలెడంత సమయం, డబ్బులు ఆదా అవుతాయి. ప్రజలు ఈ వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యాన్ని అర్థం చేసుకుంటే.. ప్రభుత్వం తాము ఎంపిక చేసుకున్న స్ఫూర్తిని కొనసాగిస్తే.. ఇదో మంచి ప్రయత్నంగా నిలిచిపోతుందని అంచనా వేస్తున్నారు.



# బీజేపీ వరంగల్ అధ్యక్షుడిగా రెండోసారి గంట రవికుమార్

- సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**



వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా గంట రవికుమార్ రెండవసారి ఎన్నికయ్యారు. వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) చంద్రశేఖర్ జీ లకు కి గంట రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు అవకాశం ఒక సాధారణ పదవి కాదని, కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టే గౌరవ భాద్యతగా భావిస్తున్నాన్నారు. తన పై నమ్మకాన్ని ఉంచిన పార్టీ నాయకత్వాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో బీజేపీ బలపడి, ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీ బలోపేతం అయ్యేలా శ్రమిస్తాను. వరంగల్ జిల్లాలోని మండలాల నుంచి నగర డివిజన్ల వరకు, పట్టణాల నుంచి గ్రామాలకు పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ఉద్యమాలను మరింత వ్యాప్తి చేసే దిశగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా గంట రవికుమార్ అన్నారు. కాగా సోమవారం గంట రవికుమార్ వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక కావడంతో పలువురు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# వేంకటేశ్వరస్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతీపురం ప్రసిద్ధి గల శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం నందు నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలసి స్వామివారి కళ్యాణం వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




# ఏఐఎస్ఎఫ్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**వేద న్యూస్, భూపాలపల్లి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 2025వ సంవత్సర డైరీ ని భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం పాటుపడుతుందని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకె అన్ని విద్యార్థి సంఘాలు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు. ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్,సాకేత్ రెడ్డి, కునూరి భగత్, దొంతరబోయిన హరి శివకృష్ణ, పవన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 'డబ్ల్యూపీఎస్' విద్యార్థికి ప్రపంచ రికార్డు

**వేద న్యూస్, హన్మకొండ :**



హంటర్ రోడ్‌లోని వరంగల్ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి అభ్యసిస్తున్న ఇమ్మడి అభిరామ్‌కు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపా దించాడు. వరంగల్ పబ్లిక్ స్కూల్లో సీనియర్ విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక దినోత్సవంలో అభిరామ్ మహాభారతంలోని కర్ణుడి వేశదా రణలో 5నిమిషాల 30 సెకన్ల పాటు అనర్గళంగా ఏకపాత్రాభినయం ప్రదర్శించాడు. ఈ ఏకపాత్రాభినయాన్ని ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రి కార్డ్ నమోదు చేసుకొని 'సూపర్ టాలెంట్ కిడ్' అవార్డుకు ఎంపిక చేశారు. ప్రతిష్టాత్మక ఈ పురస్కారాన్ని అందుకున్న అభిరామ్‌ను వరం గల్ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ ఈరసాని వెంకట్రామిరెడ్డి, డైరెక్టర్ శ్రీరా ముల ఉమారాణి , అడిషనల్ డైరెక్టర్ గూడూరు జ్యోతి, ప్రిన్సిపల్ గౌరీ కల్యాణి, వైస్ ప్రిన్సిపల్ కవిత, ప్రాథమిక తరగతుల ఇంఛార్జి పుష్పలత సోమవారం పాఠశాలలో అభినందించారు. గురువులు సోఫియా, మధుకర్, శోభారాణి, మాధవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో అర్హులైన జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- టీఎస్‌జేయూ జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్

**వేద న్యూస్, జనగామ :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలపై కమిటీ సభ్యులు కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో దాదాపు 200 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని, వీరంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. జర్నలిజం మీద ఉన్న మక్కువతో ఈ వృత్తిలోకి వచ్చి ఎన్నో కష్ట నష్టాలకోర్చి నిత్యం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మందికి సొంత ఇండ్లులేక అద్దె గృహాల్లో ఉంటున్నారని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మించి ఇవ్వాలన్నారు.

జనగామలో ఇప్పటివరకు జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదని విచారకరం అన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. అప్పటివరకు కలెక్టరేట్ లోని ఏదైనా ఖాళీగా ఉన్న గదిని ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యాటన సందర్భంగా రెండు పార్టీల ఘర్షణలో గాయపడిన జర్నలిస్ట్ ఉపేందర్ విషయాన్ని కలెక్టర్‌కు విరించడంతో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిచర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, చెల్లోజు నవీన్ చారి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వేద న్యూస్ శాయంపేట:**



తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ ప్రజలు బిజెపిని ఇక ఇప్పటికీ క్షమించరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు జరిగిన తీవ్ర అన్యాయానికి నిరసనగా భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట, భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లల్లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొన్నారు. భూపాలపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. కొద్దిసేపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు. ఈ సందర్భంగా రెండు చోట్ల నిరసన ధర్నాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే ఈ బడ్జెట్ కేటయించినట్టు ఉందని విమర్శించారు. దేశ బడ్జెట్ బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడా, తెలంగాణకు పెద్ద గాడిద గుడ్డు తీసుకొచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా
# ముందస్తు చర్యలు

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ప్రతిరోజు తాగు నీటి సరఫరా అందించేలా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ విభాగా నికి చెందిన సూపరిండెంట్ ఇంజనీర్ ఆర్ బ్లెస్ మల్లేశం కమలాపూర్ మండల పరి షత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మం డల పంచాయతీ అధికారి సిహెచ్ రవి లతో కలిసి కమలాపూర్ మండల కేంద్రం లోని బీసీ కాలనీ, కాసింపల్లి ప్రాంతాలలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరిం డెంట్ ఇంజనీర్ మల్లేశం మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగ కుండా నేటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన విధంగా చూసుకోవాలని తమ సిబ్బందికి సూచిం చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భన కార్యక్రమంలో రూరల్ వాటర్ అండ్ శానిటేషన్ డివిజనల్ ఇంజనీర్ అనిల్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీపతి, గ్రిడ్ కి సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్, కమలాపూర్ పంచాయతీ కార్యదర్శి, పంపు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు,వేల గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ నాయకత్వంలో ఫిబ్రవరి 07న ఎల్.బి స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లక్షల డప్పులు వేల గొంతులు అనే మహత్తర కార్యక్రమాన్ని,మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం ఆధ్వర్యంలో మిర్యాలగూడలో ఆవిష్కరణ చేయడం జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ప్రతి ఇంటి నుంచి మాదిగ బిడ్డ జబ్బకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకోని మాదిగల శక్తిని చాటి చరిత్రను సృష్టించాలని ఎం ఎస్ పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు, నల్గొండ జిల్లా కార్యదర్శి సంద్ర నాగరాజులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి మదుపు శ్రీను,మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మహంకాళి సురేష్, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి వద్దే రాజు మాదిగ, చింత మధు మాదిగ, దైధ సురేష్, సాల్మన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రామంజి సైదులు , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైద శ్రీను, సూరయ్య, సందీప్, రాములు, సుధాకర్, శ్రీకాంత్, గోపి, సైదులు, కొండల్, నాగేష్, శ్రీను, శరత్, రాజ్ కుమార్, వెంకట్ , అజయ్, కిషోర్, సుధాకర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి

- సైకాలజిస్ట్ పోగు అశోక్

**వేద న్యూస్ శాయంపేట:**



రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోగు అశోక్ పిలుపునిచ్చారు. శాయంపేట మండల కేంద్రంలో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఉచిత మోటివేషనల్ కౌన్సిలింగ్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా సైకాలజిస్ట్ పోగు అశోక్ శాయంపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వివిధ రకాల సూచనలిస్తూ పరీక్షలంటే భయం ఉండకూడదు. సమయాన్ని వృధా చేయకుండా రాబోయే పరీక్షలలో కచ్చితంగా మంచి మార్కులను సాధించగలమన్న విశ్వాసం, ముందుగా మీ మీద మీకు నమ్మకం ఉండాలని సూచిస్తూ 'టైం మేనేజ్మెంట్' 'ఎగ్జామ్స్ ఫోబియా-స్ట్రెస్' లాంటి వివిధ అంశాలపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజని మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ మోటివేషన్ శిక్షణ వలన విద్యార్థులలో భయం పోయి ఎగ్జామ్స్‌కు ధైర్యంగా ప్రిపేర్ అవుతారని, ఇలాంటి కార్యక్రమాలను తరచుగా విద్యాసంస్థలలో నిర్వహించాలని చెప్పారు. ఉపాధ్యాయులు రాజశ్రీ ,గీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉన్న పోలీస్ క్రీడాకారులను
# ప్రోత్సహిస్తాం: సీపీ

**మొదటి పేజీ తరువాయి**

జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య,పార్థసారధి, సురేంద్ర, మధుసూధన్,అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్,శ్రీనివాస్,శ్రీధర్ పాల్గొన్నారు.

# ఎస్సార్ డింపుల్స్ స్కూల్లో ఘనంగా వసంతి పంచమి వేడుకలు

**వేద న్యూస్, హన్మకొండ :**



గ్రేటర్ వరంగల్ నగరంలోని ఎస్సార్ డింపుల్స్ స్కూల్లో వసంతి పంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జోనల్ అనుపమ, ప్రిన్సిపల్ నిక్కత్, వైస్ ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీదేవి పూజ నిర్వహించారు. సర్వ విద్యలకు ఆధారమైన వాగ్దేవి ఎదుట పలకలు, పుస్తకాలు, పెన్నులు ఉంచి పూజలు చేశారు. అనంతరం పిల్లలకు పలకలు, బలపం ఇచ్చి అక్షరాభ్యాసం నిర్వహించారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073